
RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | గురువారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 284 | అక్టోబర్ 16, 2025 | వెల : రూ.3-00



భారతావనిలో ఆకలి కేకలు!

4లో..

- నిర్లక్ష్యం వహిస్తే అంతే సంగతులు
- వెన్నెముక భవిష్యత్తులో పని చేసేనా?
- సాంకేతికత..సవాలు! హ్యూమన్ హెల్త్‌పై ప్రభావం
- టెక్నాలజీ యుగంలో మానవుడికి లాభాలు.. నష్టాలు
- నేడు ప్రపంచ వెన్నెముక దినోత్సవం



# ‘వెన్ను’లో వణుకు!



**వేద న్యూస్, డెస్క్:**

సాంకేతికతకు ప్రతీ ఒక్కరూ సలాం కొడుతున్న సందర్భం ప్రస్తుతం నెలకొంది. భౌతిక, శారీరక శ్రమను తగ్గించి మానవ జీవితానికి హాయిని చేకూర్చే దిశగా సాంకేతిక ఆవిష్కరణలు నిత్యం మనం చూస్తున్నాం. శాస్త్రవేత్తలు, నిపుణులు ఆ దిశగా ముందుకు సాగుతున్నారు. అయితే, ఇదంతా నాణేనికి ఒక వైపు మాత్రమే కాగా, మరో వైపున సాంకేతికతో అనారోగ్య సవాళ్లు ఏర్పడుతున్నాయండోయ్.. అవునండీ.. మీరు.. చదివింది నిజమే.. సాంకేతికతతో మానవుడు అనారోగ్యం పాలయ్యే పరిస్థితులు మెండుగా కనిపిస్తున్నాయి. హ్యూమన్ హెల్త్‌ను సవాలు చేసే అంశంగానూ సాంకేతికత మారుతున్నది.

**- భారంగా టెక్నాలజీ!**

టెక్నాలజీ అనేది మానవ శరీరాలపై పడుతున్న నిశ్శబ్ద భారమండోయ్.. అది తీవ్రమైన ఆందోళన కలిగిస్తోంది. కంప్యూటర్ ముందు గంటల తరబడి కూర్చోవడం, మొబైల్ ఫోన్‌ను నిరంతరం వంచుకుని చూడడం, టాబ్లెట్‌పై పని చేయడం మన రోజువారీ జీవనశైలిలో భాగమైపోయాయి. ఈ అలవాట్లు నెమ్మదిగా వెన్నెముకను దెబ్బతీస్తున్నాయని గమనించే వారు తక్కువ. నేడు ప్రపంచ వెన్నెముక దినోత్సవం సందర్భంగా ఈ సమస్యను గంభీరంగా ఆలోచిం చాల్సిన అవసరం ఉంది. పాత కాలంలో మనుషుల జీవితం కదలికలతో నిండివుండేది. పొలాల్లో పని, నడకలు, శారీరక కృషి ఎక్కువగా ఉండేది. కానీ ఇప్పుడు పని ఎక్కువగా కుర్చీలోనే కుదించుకుంది. ఈ కూర్చునే విధానం కూడా సరైన భంగిమలో ఉండకపోవడం వల్ల వెన్నె ముకపై ఒత్తిడి పెరుగుతోంది. ఒక మనిషి సహజంగా నిలబడిన స్థితిలో వెన్నెముకకు పడే బరువు కంటే మొబైల్ చూస్తూ తల

మిగతా 3వ పేజీలో..



## బీటీ రోడ్డుపై మక్కకంకులు

**వేద న్యూస్, ఇబ్రహీంపట్నం:**

ఇబ్రహీంపట్నం మండల ప్రధాన రహదారులపై మక్కకంకులు ఆరబెట్టడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మహమ్మద్ సలీం మాట్లాడుతూ మొక్కజొన్న కంకులు రోడ్డుపై ఆరబెట్టుకోవడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, మండలంలోని సంబంధిత రైతులందరు ప్రధాన రహదారిపై మొక్కజొన్న కంకులను ఆరబెట్టకుండా వారికి అనువైన ప్రాంతాలలో తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. రోడ్డు వెంబడి దాదాపు 70 శాతం రోడ్లను ఆక్రమించి మొక్క జొన్న ఆరబెట్టడం వలన వాహనదారుల రాకపోకలకు చాలా ఇబ్బందులు ఎదురుకుంటున్నారని అన్నారు. ఒక వాహనం వస్తే మరో వాహనం వెళ్ళడానికి దారి లేక మొక్కజొన్న పై నుండి వెళ్లిన వాహనాలు ఆధుపుతాప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. సంబంధిత రైతులకు చట్ట ప్రకారం ఇబ్బందులు ఏర్పాడే అవకాశం ఉందని, వాహనదారుల ప్రయాణికుల దృష్ట్యా అలోచించి మండలంలోని ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా చూడాలని రైతులను సవినయంగా కోరారు.

## పండగ ఆఫర్లలో సైబర్ మోసాలపై హెచ్చరిక



**వేద న్యూస్ డెస్క్:**

పండగ సీజన్ ప్రారంభం అవుతున్న సందర్భంగా ఆన్‌లైన్ షాపింగ్ చేసే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు. దీపావళి, దీపోత్సవాల సమయంలో సైబర్ నేరగాళ్లు భారీ డిస్కౌంట్లు, బహుమతుల పేరుతో వినియోగదారులను ఆకర్షించి ఆర్థికంగా మోసపెడుతున్నారు. నకిలీ వెబ్‌సైట్లు, ప్రమాదకరమైన ఏపీకే ఫైల్స్, ఫిషింగ్ లింకులు, సోషల్ మీడియా ప్రకటనల ద్వారా ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ఒక మహిళ ప్రత్యేక గిఫ్ట్ ఆఫర్ నమ్మి రూ. ఒక లక్షా 40 వేల వరకు మోసపోయారు. అజంపురాకు చెందిన వృద్ధుడు ఫేక్ కస్టమర్ కేర్ కాల్ ద్వారా రూ. ఒక లక్షా 2 వేల వరకు తన ఖాతా నుంచి పోగొట్టుకున్నారు. సైబర్ నేరగాళ్లు వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో నమ్మకంకాని ఆఫర్ల లింకులు పంపి, ఆ ఫైల్స్ డౌన్‌లోడ్ చేయించిన తర్వాత వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు, క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు నంబర్లు, ఓటీపీలను దొంగిలించి ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. కొందరు చిన్న మొత్తంలో ప్రాసెసింగ్ ఫీజు చెల్లించమని చెప్పి, తర్వాత పెద్ద మొత్తాన్ని మోసగిస్తున్నారు. పోలీసుల సూచనలు ప్రకారం గుర్తుతెలియని లింకులు, ఫైల్స్ ఇన్‌స్టాల్ చేయవద్దు. కేవలం విశ్వసనీయ, గుర్తింపు పొందిన వెబ్‌సైట్ల నుండి మాత్రమే కొనుగోలు చేయాలి. అపరిచిత లింకులు, పోర్టళ్లలో బ్యాంక్, కార్డు వివరాలను ఎల్లప్పుడూ నమోదు చేయవద్దు. బహుమతులు, రివార్డులు, లక్కీ డ్రా పేరుతో వచ్చే కాల్స్, మెసేజ్‌లకు స్పందించరాదు. అన్ని ఆన్‌లైన్ బ్యాంకింగ్, షాపింగ్ ఖాతాలకు రెండు దశల ప్రమాణం ఎల్లప్పుడూ ఎనేబుల్ చేయాలి. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు కాల్ చేయాలి లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలి. తక్షణమే స్పందిస్తే మోసపూరిత లావాదేవీలను నిలిపివేయడం ద్వారా నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రజలకు పండగ సీజన్‌లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి మద్దతు ధర పొందాలని కలెక్టర్ ఎం. హరిత సూచించారు. 2025-26 పత్తి కొను గోలు పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సీసీఐ, వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా, పోలీస్, అగ్నిమా పక శాఖ తదితర శాఖలతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఈ ఏడాది జిల్లాలో 5 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. గత ఏడాది 2,46,000 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేశారని వెల్లడించారు. జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తారని, వేములవాడ పరిధిలో రెండు, కోనరావుపేట మండలంలో ఒకటి, ఇల్లంతకుంట మండలంలో రెండు ఉన్నాయని తెలిపారు. పత్తి నాణ్యత ఆధారంగా క్వింటాలుకు రూ. 7689 నుంచి 8110 మద్దతు ధర ఉందని వెల్లడించారు. రైతులు తమ సమీపంలోని ఆయా సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు పొందాలని పిలుపు నిచ్చారు. లికపాస్ కిసాన్‌లిలో రైతులు స్లాట్ బుక్ చేసుకునే విధానంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని, మద్దతు ధర పొందేలా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పత్తి మద్దతు ధర పోస్టర్లను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, మార్కెటింగ్ అధికారి ప్రకాష్, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, సిసిఐ అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.


## కాంతమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో సీఎం



**వేద న్యూస్, హన్మకొండ:**

నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవ రెడ్డి మాతృమూర్తి కాంతమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హాజరయ్యారు. హనుమకొండ జిల్లా వడ్డేపల్లిలో జరిగిన కార్యక్రమంలో కాంతమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవ రెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాలేజీ గ్రౌండ్‌లో స్టేడియం వద్దు



- అఖిలపక్ష విద్యార్థి సంఘ నాయకుల జేఏసీ
- ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్‌కు వినతి

**వేద న్యూస్, జమ్మికుంట:**

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అథ్లెటిక్స్ మినీ స్టేడియం నిర్మించాలని కలెక్టర్ ఆదేశాలు కళాశాల ప్రిన్సిపాల్‌కు

మిగతా 2వ పేజీలో..

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ పాలసీపై సమీక్ష

- సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శనం - అక్రిడిటేషన్ కార్డుల త్వరిత జారీ

**వేద న్యూస్ డెస్క్:**



డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సచివాలయం లో మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస రెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ కమి షనర్ సిహెచ్.ప్రియాంక, సీఎం సిపిఆర్‌వో మల్సూర్‌తో కలిసి జర్నలిస్టుల అక్రిడిటేషన్ పాలసీపై సమగ్ర చర్చ నిర్వహించారు. సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ, పాలసీ మార్గదర్శకాలు, జర్నలిస్టుల

మిగతా 2వ పేజీలో..

## ముదిరాజ్ జాతికి సేవ చేయడం కోసమే మెపా



**వేద న్యూస్, హన్మకొండ :**

మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) జనగాం జిల్లా కమిటీని శుక్రవారం ఎన్నుకోవడం జరుగుతుందని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. ఆయన బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ కమిటీ ఎన్నికకు ఎన్నికల పరిశీలకులు గా హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గోనెల విజేందర్ ముదిరాజ్ వ్యవహరిస్తారని,పూర్తి సమాచారం కోసం విజేందర్ ని 8309495741 లో సంప్రదించాలని సూచించారు. విద్య ఉద్యోగ సాధికారత కోసం కృషి చేస్తూ ముదిరాజ్ జాతికి సేవ చేయడం కోసమే మెపా కమిటీలోకి రావాలని పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు.


## జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఆచార్య కట్ల రాజేందర్



**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

కాకతీయ విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగ ఆచార్యులు ఆచార్య కట్ల రాజేందర్ ప్రతిష్టాత్మక ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఒక సంవత్సరం కాలానికి ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ నిర్ణయం ఇటీవల రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయపూర్ నగరంలో అక్టోబర్ 12 - 13, 2025 తేదీలలో జరిగిన ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్ జాతీయ కార్యవర్గ సమావేశంలో నిర్వాహకులు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఆచార్య రాజేందర్ ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్, వరంగల్ చాప్టర్ కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. ఈసందర్భంగా విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థిని విద్యార్థులు ఆచార్య రాజేందర్ కు అభినందనలు తెలిపారు.

## కేయూ ఉద్యోగులందరికీ ఎఫ్ఆర్ సి



**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

కాకతీయ విశ్వవిద్యాలయంలోని ఉద్యోగులందరికీ బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు త్వరలో " పేస్ రెకగ్నిషన్ అట్టేడేన్స్" ను అమలు పరచనున్నట్లు కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం వెల్లడించారు. బుధవారం నాడు కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి కమిటీ హాల్ లో జరిగిన ప్రిన్సిపాల్ ల సమావేశంలో దీనిపై చర్చించినట్టు ఆచార్య రామచంద్రం వెల్లడించారు.

## కాలేజీ గ్రౌండ్‌లో స్టేడియం వద్దు

వచ్చాయి. ఈ విషయం తెలుసుకున్న జమ్మికుంట అఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకులు బుధవారం కళాశాలకు వెళ్లి కళాశాల ప్రిన్సిపాల్‌ను కలిశారు. కాలేజీ గ్రౌండ్ లో స్టేడియం వద్దని పేర్కొన్నారు. కళాశాల మైదానం 20 ఎకరాలకు గాను ఈరోజు 8 ఎకరాలకు వచ్చిందని, దానిపైన పలుమార్లు జమ్మికుంటలో, కరీంనగర్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, ఇప్పుడు అథ్లెటిక్స్ మినీ స్టేడియం వస్తే కనుక కళాశాలకు రోజు వాకింగ్ కు వచ్చేందుకు కానీ పరిసర ప్రాంతంలో పిల్లలకు ఆడుకోవడానికి వచ్చే వారి స్వేచ్ఛకు భంగం వాటిల్లుతుందని చెప్పారు. ఏదైనా అభివృద్ధి చేయాలనుకుంటే కళాశాలకు సంబంధించి అభివృద్ధి చేస్తే దానికి తాము అంగీకరిస్తామని తెలిపారు. అథ్లెటిక్స్ మినీ స్టేడియాన్ని నిర్మించాలనుకుంటే.. ముందుగా కబ్జాకు గురైనటువంటి ఇళ్లను కూల్చేసి కళాశాల స్థలాన్ని కళాశాలకు అప్పజెప్పిన తర్వాత.. స్టేడియం గురించి చర్చిద్దాం అని వెల్లడించారు. ఈ మేరకు అఖిలపక్ష విద్యార్థి సంఘ నాయకుల జేఏసీ తరఫున వారు ప్రిన్సిపాల్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో గట్టు సాయిరాం, అమ్మ వెంకటేష్ యాదవ్, ఎండీ సజ్జద్, మాదారం రత్నాకర్, సుధీర్, రాజేష్, విష్ణు, నవీన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**వేద న్యూస్, టేక్మాల్ :**

భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బొడ్మట్ పల్లి చౌరస్తాలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి గ్రామ తాజా మాజి సర్పంచ్ కలాలి స్వరూప దశరథ్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లీడ్ ఇండియా మాస్టర్ ట్రైనర్ కొటంగారి శంకరయ్య మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం పేపర్ బాయ్ నుండి ప్రెసిడెంట్ వరకు ఎదిగిన మహానీయుడు ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగినటువంటి మహోన్నత మైనటువంటి వ్యక్తి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అందుకే యుఎన్ఓ అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవంగా ప్రకటించడం మన దేశానికి గర్వకారణం అంతేకాకుండా అబ్దుల్ కలాం గారు డిఆర్డిఓ ఇస్రో వంటి వాటిలో కీలక పాత్ర పోషించి దేశ ఖ్యాతిని చాటారు.ఇటువంటి మహానీయుని వేడుకలు ఘనంగా జరుపుకోవడం ప్రతి ఒక్క భారతీయుని బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ చీలపల్లి రవిశంకర్, ఘటంగారి ఈశ్వరప్ప ,కంకర భరత్ భూషణ్, కలాలి రాజేశ్వర్ గౌడ్, కొటంగారి పాపయ్య,కొల్లపల్లి శ్రీనివాస్, తలారి మందీర్, కంకర విఠల్, బేగరీ శంకరయ్య,పాండు, నాగయ్య,కంకర చెన్నయ్య, తంప్లూరి కృష్ణ,భవాని అరుణ్, కంకర మల్లయ్య,కంకర బీరప్ప,కంకర మల్లేష్ ,తదితరులు పాల్గొన్నారు.



## బీసీ జేఏసీ రాష్ట్ర బంద్ జయప్రదం చేయండి




**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

బీసీ రిజర్వేషన్ల అమలు కోసం ఈ నెల 18న తలపెట్టిన బంద్ ను విజయవంతం చేయాలని పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ పిలుపునిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం కాకతీయ విశ్వవిద్యాలయం పూలే ప్రాంగణంలో పాస్ ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ ఈ నెల 18న బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్ లో సబ్బండ వర్గాలు పార్టీలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని, అప్పుడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చి రిజర్వేషన్ అమలుకు అడ్డంకులు సృష్టించరని విజ్ఞప్తి చేశారు. ఈ బంద్ లో రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలు, కుల సంఘాలు పాల్గొని ఐక్యత చాటినప్పుడే రిజర్వేషన్ వ్యతిరేకల్లో వణుకు పుట్టుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, పాస్ జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు బాబు యాదవ్, పాస్ నాయకులు బోళ్ల వీర ప్రతాప్, డాక్టర్ వంగాల సుధాకర్, నీలం ప్రనూప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతంగా పూర్తి చేయాలి




**వేద న్యూస్, ఇబ్రహీంపట్నం:**

ఇబ్రహీంపట్నం మండలంలోని మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీవో మొహమ్మద్ సలీం తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని బర్దిపూర్ మూలరాంపూర్ ఎర్దండి గ్రామాలను సందర్శించి ఇందిరమ్మ లబ్ధిదారులకు సూచించడం జరిగింది. ఇప్పటివరకు మంజూరు కాబడి నిర్మాణాలు చేసుకునేటువంటి లబ్ధిదారులకు అందరికీ కూడా వెంటవెంటనే డబ్బులు ఇప్పించడం జరిగిందని,కావున నిర్మాణాలు చేపడుతున్న వారందరూ కూడా వీలైనంత తొందరగా నిర్మాణాలు పూర్తి చేసుకుంటే రావాల్సినటువంటి డబ్బులు తొందరగా ఇప్పించగలమని తెలిపారు.. మేస్త్రీల కొరత ఇతర కారణాలతో నిర్మాణాలు ఆలస్యం కావద్దని నిర్ణీత సమయంలోపల నిర్మాణాలని పూర్తి చేసుకోవాల్సిందిగా లబ్ధిదారులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ అధికారి రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు దివాకర్, ప్రసాద్,మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కళాశాలలో ఐసెట్ స్పాట్ అడ్మిషన్స్

**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

తెలంగాణ ఐసెట్ 2025 కన్వీనర్ విడుదల చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా 2025-26 విద్యా సంవత్సరానికి కాకతీయ విశ్వవిద్యాలయంలోని సుబేదారిలోని యూనివర్సిటీ మహిళా కళాశాలలో ఎంబిఏ, ఎంసిఏ కోర్సులలో మిగిలిన సీట్లకు చివరి అవకాశం స్పాట్ అడ్మిషన్స్ ఉన్నాయి. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో 17 అక్టోబర్ నుండి 21 అక్టోబర్ వరకు స్పాట్ అడ్మిషన్ కోసం ఈ కళాశాలలో హాజరు కావాలి. ఖాళీల వివరాలు కళాశాల నోటీసు బోర్డు, tgicet.nic.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. అడ్మిషన్లు ఐసెట్ సమన్వయకర్త మార్గదర్శకాలకు అనుగుణంగా సీట్లు కేటాయించబడతాయని కళాశాల ప్రిన్సిపాల్ డా. బి.ఎస్.ఎల్. సౌజన్య ఒక ప్రకటనలో తెలిపారు.

## డిక్షనరీ, పెన్స్ పంపిణీ




**వేద న్యూస్, ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో కందికట్కూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీ (రైలు బడి) పాఠశాలలో భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం జయంతి ప్రపంచ విద్యార్థుల దినోత్సవం నిర్వహించారు .ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు పూర్వ ఉపాధ్యాయులు మనువాడ శంకర్ పాఠశాలకు వితరణ చేసిన డిక్షనరీ పెన్స్ మండల విద్యాధికారి చేప్యాల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం భారత దేశపు మాజీ రాష్ట్రపతిగా క్షిపణి శాస్త్రవేత్తగా భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరు గావించి మన దేశానికి ఎంతో పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అనువోజు రాజు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరుగురు అరెస్ట్




**వేద న్యూస్,శాయంపేట:**

ఇంటి స్థల విషయంలో గొడవల కారణంగా ఆరుగురిని అరెస్ట్ చేశారు. శాయంపేట సిఐ పి. రంజిత్ రావు,ఎస్సై జక్కుల పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల పదునాలుగవవ తేదీన శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామం నికి చందా సుధాకర్ పై పాత పగల దృష్ట్యా అదే గ్రామానికి చెందిన చందా ప్రశాంత్ అతని కుటుంబ సభ్యులు చందా విజయ, ఆకుతోట జ్యోతి , ఆకుతోట పూర్ణ చందర్ , చింతపట్ల రాజు , చింతపట్ల కిట్టు , అందరు కలిసి చందా సుధాకర్ పై దాడి చేసి తల పగులగొట్టగా వారిపై నిన్న శాయంపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. ఇదే క్రమంలో ఈ నెల పదిహేనవ తేదీన ప్రగతి సింగారం గ్రామం వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా పోలీస్ వారిని చూసి పారిపోయే ప్రయత్నం చేయగా, వారిని అదుపులోకి తీసుకొని, వారిని పరకాల కోర్ట్ వద్ద హాజరు పరిచి రిమాండ్ కి తరలించారని శాయంపేట సిఐ పి.రంజిత్ రావు,ఎస్సై జక్కుల పరమేష్ తెలిపారు.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ పాలసీపై సమీక్ష

సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చ జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కొనసాగిస్తున్న కృషి, అమలు చేసిన విధానాలు వివరిస్తూ, ఈ సమావేశంలో అధికారులను మార్గనిర్దేశం చేశారు. మంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు, అక్రిడిటేషన్ పాలసీ ద్వారా జర్నలిస్టుల గౌరవాన్ని, వారి సంక్షేమాన్ని కాపాడే విధంగా మార్గదర్శకాలు రూపొందించడం అత్యంత ముఖ్యమని. పాలసీ ప్రకారం వీలైనంత త్వరగా అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయాలని, అధికారులు తుది రూపంలో పాలసీని తీసుకొచ్చి అమలు చేయాలని సూచించారు. ఈ చర్చ ద్వారా అర్హులైన జర్నలిస్టులు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సకాలంలో పొందగలుగుతారు. సమావేశంలో అధికారులు, కమిషనర్ మరియు ఇతర అధికార ప్రతినిధులు చర్చలకు పాల్గొని, అక్రిడిటేషన్ విధానంలో సవరణలు, సౌకర్యాలు, డిజిటల్ సౌకర్యాల అమలు, సమాచార పరిరక్షణ, మరియు జర్నలిస్టుల సమాచార నాణ్యతను పెంపొందించడానికి అనుసరించాల్సిన మార్గాలను సమీక్షించారు.

# సంపాదకీయం

## మారుతున్న ఉద్యోగ ప్రపంచంలో నాయకత్వం ఎలా ఉండాలి

ఆధునిక ఉద్యోగ సంబంధాలు గతంతో పోలిస్తే పూర్తిగా మారిపోయాయి. ఒకప్పుడు బాస్ అంటే భయపడాల్సిన వ్యక్తి, ఆజ్ఞలు జారీ చేసే అధికారి అనే భావన ఎక్కువగా ఉండేది. కానీ నేటి కార్యాలయ సంస్కృతి మారుతోంది. ఇప్పుడు బాస్ అంటే కేవలం ఆదేశాలు ఇచ్చేవాడు కాదు, దారి చూపేవాడు, ప్రేరేపించేవాడు, ఉద్యోగి సామర్థ్యాన్ని వెలికితీసే మార్గదర్శకుడు కావాలి. బాస్ డే సందర్భంగా నాయకత్వం అంటే అసలు ఏమిటి అనే ప్రశ్నను మనం తిరిగి ఆలోచించుకోవాల్సిన సమయం ఇది.

ఉద్యోగుల్లో ప్రతిభ, ఆలోచన, సృజనాత్మకత వెలుగులోకి రావాలంటే భయపెట్టే వాతావరణం కంటే నమ్మకం కలిగించే వాతావరణం ముఖ్యం. ఆధునిక నాయకుడు ముందుండి నడిపే వాడు కాదు, తోడుగా నడిచి దారి చూపే వాడిగా ఉండాలి. ఉద్యోగి చేసిన పని కేవలం లక్ష్య గణాంకాల్లో కాదు, అతని ఎదుగుదలలో కూడా కనిపించాలి. పనిచేసే వ్యక్తిని వనరుగా కాకుండా మనిషిగా చూడటం నాయకుడి అసలు గుణం. విన్నపాలు వినగల చెవులు, అర్థం చేసుకునే మనసు, ప్రేరేపించే మాటలు ౧ ఇవి బాస్‌కు అవసరమైన కొత్త ప్రమాణాలు. ప్రతి కార్యాలయంలో పని ఒత్తిడి సహజమే. కాని ఆ ఒత్తిడిని టీమ్‌కి భారం కాకుండా ప్రేరణగా మార్చగల వ్యక్తినే నిజమైన నాయకుడని పిలవాలి. కొన్ని కార్యాలయాల్లో బాస్ ఒత్తిడి పెంచితేనే పనిచేస్తారు అనే భావన ఉంటుంది. కానీ ఇప్పుడు పరిస్థితి మరోలా ఉంది. ఉద్యోగులు గౌరవించే బాస్ కోసం పనిచేస్తారు, భయపడే బాస్ కోసం కాదు. గౌరవం కలిగించేది అధికారం కాదు, న్యాయం. అందరికీ సమాన అవకాశాలు ఇవ్వగల, తప్పు జరిగితే దూషించకుండా దారి చూపగల నాయకత్వం ఉద్యోగుల్లో నమ్మకం పెంచుతుంది. మరో ముఖ్య అంశం టీమ్‌తో బాస్ మధ్య ఉండే భావోద్వేగ దూరం. ఆధునిక సంస్థలు చాలా వరకు నిర్మాణాత్మకంగా ఉన్నప్పటికీ, మాత్రం యాంత్రికంగా మారకూడదు. ప్రతి ఉద్యోగి వెనుక ఒక వ్యక్తిగత జీవితం, భావోద్వేగాలు, కష్టాలు, ఆశలు ఉంటాయి. వీటిని గుర్తించి వారికి తోడుగా ఉండగల బాస్‌నే ప్రజలు హృదయపూర్వకంగా అనుసరిస్తారు. మృదుత్వం బలహీనత కాదు, అది నాయకత్వంలోని అత్యంత బలమైన శక్తి అని ఇప్పుడు ప్రపంచం అంగీకరిస్తోంది.

ఇదంతా చూసినప్పుడు బాస్ డే కేవలం కృతజ్ఞత తెలిపే రోజు మాత్రమే కాదు, నాయకత్వ అర్థాన్ని పునర్నిర్వచించాల్సిన రోజు కూడా. పదవితో వచ్చే అధికారాన్ని కాకుండా, మనసుతో వచ్చే ప్రభావాన్ని సంపాదించగలగడం అసలైన నాయకత్వం. ఉద్యోగి తన బాస్‌కి భయంతో కాక, గౌరవంతో దగ్గరవుతే ఆ ఆఫీస్‌లో అభివృద్ధి సహజంగా జరుగుతుంది. ఆధునిక ఉద్యోగ సంస్కృతికి తగిన నాయకత్వం అంటే అదే ముందు వరసలో నిలబడి ఆజ్ఞలు ఇవ్వడం కాదు, ఇతరుల్ని ముందుకు నడిపే మార్గాన్ని వెలిగించడం.

ఆఫీసుల్లో చాలాసార్లు కనిపించే వాస్తవం ఏమిటంటే విజయానికి క్రెడిట్ బాస్‌కి, తప్పులకు బాధ్యత ఉద్యోగికి మోపడమనే పాత విధానం. ఈ ధోరణి ఇప్పుడు మారాలి. విజయాన్ని టీమ్‌కి పంచి, వైఫల్యాన్ని నాయకత్వంగా స్వీకరించగల ధైర్యం ఉన్నవాడే నిజమైన నాయకుడు. ఇటువంటి నాయకుడు ఉన్న కార్యాలయంలో ఉద్యోగులు తప్పులను భయపడరు, వాటి నుంచి నేర్చుకోవడానికి సిద్ధంగా ఉంటారు. ఈ స్వేచ్ఛ ఉద్యోగుల్లో సృజనాత్మకతకు దారి తీస్తుంది. ఆలోచించేందుకు అవకాశం ఇచ్చే బాస్ చేతుల్లోనే నిజమైన అభివృద్ధి మొలకెత్తుతుంది. ఇప్పటి యువత విమర్శకు భయపడరు, కానీ అవగాహనతో చెప్పిన సూచనలను గుండెల్లో దాచుకుంటారు. అందుకే నాయకత్వంలో కమ్యూనికేషన్ కీలకం. మాటల ద్వారా ఉద్యోగులను కించపరచడం కాదు, వాళ్ల ఉన్నతిని గుర్తించి ప్రోత్సహించడం ముఖ్యం. గొప్పది. మాటల్లో గౌరవం చూపి, పనిలో ఒత్తిడి పెంచే నాయకుడు కంటే, పనిలో మద్దతు ఇచ్చే నాయకుడే ఉద్యోగి హృదయంలో స్థానం సంపాదిస్తాడు. దీన్ని గుర్తించిన నాయకత్వం మాత్రమే దీర్ఘకాలం నిలుస్తుంది. ఒక బాస్ నిజంగా గొప్పవాడని చెప్పాలంటే అతని టీమ్‌లో భయం లేకుండా ప్రశ్నలు అడగగల వాతావరణం ఉందా లేదా అన్నదే ప్రమాణం. ప్రశ్నించగల ఉద్యోగి ఉన్న చోట ఆలోచన ఉంటుంది. ఆలోచన ఉన్న చోట అభివృద్ధి తప్పదు. ఆధునిక కార్యాలయాల్లో పారదర్శకత, తెరవెనుక సంభాషణ, పరస్పర గౌరవం ఉంటే అక్కడ బాస్ అనే పదం అధికారానికి కాక నాయకత్వానికి ప్రతీకగా మారుతుంది.

సంస్థల విజయం కేవలం వ్యాపార లాభాలతో కాదు, అక్కడ పనిచేసే ప్రతి ఉద్యోగి సంతృప్తితో కొలవాలి. ఈ సంతృప్తిని ఇచ్చేది జీతం కాదు, వ్యవహారం. రోజుకు ఎనిమిది గంటలు గడిపే కార్యాలయం ఒక ఒత్తిడి కేంద్రం కాకుండా నేర్చుకునే స్థలం అయితే ఉద్యోగులు దానిని కేవలం ఉద్యోగంగా కాక జీవిత భాగంగా చూస్తారు. ఇలాంటి ప్రేరణ కలిగించే వాతావరణాన్ని నిర్మించడం ఒక బాస్ కంటే నాయకుడి పని. ఆధునిక యుగానికి తగిన నాయకత్వం అంటే అదే మనుషులను ఉపయోగించడం కాదు, వాళ్లలోని సామర్థ్యం పూయేలా చేయడం. ఒక బాస్ నిజంగా గొప్పవాడని చెప్పాలంటే అతని టీమ్‌లో భయం లేకుండా ప్రశ్నలు అడగగల వాతావరణం ఉందా లేదా అన్నదే ప్రమాణం. ప్రశ్నించగల ఉద్యోగి ఉన్న చోట ఆలోచన ఉంటుంది. ఆలోచన ఉన్న చోట అభివృద్ధి తప్పదు. ఆధునిక కార్యాలయాల్లో పారదర్శకత, తెరవెనుక సంభాషణ, పరస్పర గౌరవం ఉంటే అక్కడ బాస్ అనే పదం అధికారానికి కాక నాయకత్వానికి ప్రతీకగా మారుతుంది.

సంస్థల విజయం కేవలం వ్యాపార లాభాలతో కాదు, అక్కడ పనిచేసే ప్రతి ఉద్యోగి సంతృప్తితో కొలవాలి. ఈ సంతృప్తిని ఇచ్చేది జీతం కాదు, వ్యవహారం. రోజుకు ఎనిమిది గంటలు గడిపే కార్యాలయం ఒక ఒత్తిడి కేంద్రం కాకుండా నేర్చుకునే స్థలం అయితే ఉద్యోగులు దానిని కేవలం ఉద్యోగంగా కాక జీవిత భాగంగా చూస్తారు. ఇలాంటి ప్రేరణ కలిగించే వాతావరణాన్ని నిర్మించడం ఒక బాస్ కంటే నాయకుడి పని. ఆధునిక యుగానికి తగిన నాయకత్వం అంటే అదే మనుషులను ఉపయోగించడం కాదు, వాళ్లలోని సామర్థ్యం పూయేలా చేయడం.అందుకే నాయకత్వంలో కమ్యూనికేషన్ కీలకం. మాటల ద్వారా ఉద్యోగులను కించపరచడం కాదు, వాళ్ల ఉన్నతిని గుర్తించి ప్రోత్సహించడం ముఖ్యం. గొప్పది. మాటల్లో గౌరవం చూపి, పనిలో ఒత్తిడి పెంచే నాయకుడు కంటే, పనిలో మద్దతు ఇచ్చే నాయకుడే ఉద్యోగి హృదయంలో స్థానం సంపాదిస్తాడు. దీన్ని గుర్తించిన నాయకత్వం మాత్రమే దీర్ఘకాలం నిలుస్తుంది.

# ‘వెన్ను’లో వణుకు!

వంచినప్పుడు పడే బరువు అనేక రెట్లు అధికమని వైద్యుల హెచ్చరిక. ఈ ఒత్తిడి నొప్పి రూపంలో మొదలై, క్రమంగా నాడులపై ప్రభావం చూపి, జీవితాన్ని బాధాకరంగా మార్చగలదు.

పిల్లల్లో ఈ సమస్య మరింత వేగంగా పెరుగుతోంది. ఆన్‌లైన్ తరగతులు, వీడియో గేమ్స్, సామాజిక మాధ్యమా లతో పిల్లలు గంటల తరబడి ఒకే స్థానంలో వంగి కూర్చుంటున్నారు. చిన్న వయస్సులోనే భుజ నొప్పులు, మెడ బిగుసుకుపోవడం, వెన్ను బరువుగా అనిపించడం లాంటి సమస్యలు కనిపించడం ఆందోళన కలిగించే విషయం. పాఠశాలల్లో శరీర భంగిమపై అవగాహన కల్పించే ప్రయ త్నాలు జరుగుతున్నప్పటికీ, ఇంటి వాతావరణంలో ఆ జాగ్రత్త కొనసాగడం లేదు. పుస్తక సంచుల బరువు తగ్గించేందుకు జరిగిన పోరాటం తరువాత ఇప్పుడు గాడ్జెట్ల బరువు కనిపించని విధంగా వెన్నెముకను వంచిస్తోంది.

**- జీవనశైలితో ఇక్కట్లు**

ఉద్యోగుల జీవితం కూడా పెద్దగా భిన్నంగా లేదు. లక్ష్యాలు, డెడ్‌లైన్లు, ఆఫీస్ ఒత్తిడులు మధ్యలో శరీర భంగిమపై ఆలోచించేందుకు సమయం కూడా చాలామందికి ఉండదు. ఒక పోజిషన్‌లో గంటల పాటు కుదురుగా కూర్చోవడం వలన వెన్నెముక సహజ వంపు మారిపోతుంది. తాత్కాలిక నొప్పిని గమనించకుండా వదిలేస్తే అది దీర్ఘకాలిక సమస్యగా మారి జీవన నాణ్యతను దెబ్బతీస్తుంది. నడవడం, కొంచెం కదలడం, మధ్య మధ్యలో లేచి చాచుకోవడం వంటి చిన్న చర్యలు పట్టించుకోకపోవడం వలన పెద్ద నష్టం సంభవిస్తోంది. వెన్నెముక ఆరోగ్యం కేవలం వైద్య సమస్య కాదు, అది జీవనశైలిలోని అసమతుల్యతకు సూచిక. మొబైల్, ల్యాప్‌టాప్ వాడకుండా ఉండడం సాధ్యం కాకపోయినా వాటిని ఉపయోగించే విధానంలో మార్పులు చేసుకోవచ్చు. తల నిటారుగా ఉండేలా స్క్రీన్‌ను కంటి స్థాయికి తేవడం, వెన్నుకు ఆశ్రయం కలిగేలా కుర్చీ ఎంచుకోవడం, ప్రతి గంటకు కనీసం ఐదు నిమిషాలు నడవడం వంటి చర్యలు సహజమైన పరిష్కారాలుగా మారవచ్చు. యోగా, ప్రాణాయామం, సాదాసీదా స్ట్రెచింగ్ వ్యాయామాలు వెన్నెముకను చురుకుగా ఉంచగల సాధనాలు.

మన శరీరానికి ఉన్న పట్టుదల మనసుకు లేకపోతే శరీరం పడే భారాన్ని భవిష్యత్తులో భరించవలసిందే. వెన్నెముక మన శరీరానికి ధృఢతనిచ్చే స్తంభం. ఆ స్తంభం వంగిపోతే మన ఘనత కూడా వంగిపోవాల్సిందే. కాబట్టి టెక్నాలజీని తప్పుబట్టకుండా దాన్ని సరిగా వినియోగించడం నేర్చుకోవాలి. స్క్రీన్‌ల ముందు గడుపుతున్న సమయాన్ని తెలివిగా విభజించాలి. శరీరానికి అది శరీరమని గుర్తు చేసే విధంగా ప్రతిరోజు కొద్దిపాటి కదలికకు అలవాటు పడాలి. వెన్నెముక ఆరోగ్యం కాపాడుకోవడం అంటే కేవలం నొప్పి నివారణ కాదు, అది స్వేచ్ఛగా కదలాడే జీవితం కోసం తీసుకునే ముందస్తు జాగ్రత్త. టెక్నాలజీ యుగంలో మన భవిష్యత్తు వంగిపోయిన వెన్నెముకలతో కాకుండా, నిటారుగా నిలిచే ఆరోగ్యంతో ఉండాలంటే ప్రతి మనిషి ఇప్పుడే ఆలోచించడం ప్రారంభించాలి.

**- హెల్త్‌పై ఫోకస్ మస్ట్**

వెన్నెముక బాధ ఒకసారి మొదలైతే అది క్రమంగా మానసిక ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేయగలదు. నొప్పి కారణంగా పనిపై దృష్టి కేంద్రీకరించలేకపోవడం, చిరాకు, అలసట, చిరు బాధలతో రోజువారీ జీవితం భారంగా అనిపించడం సహజం. ఈ స్థితి కొనసాగితే ఉత్సాహం తగ్గి జీవితం నిస్సారంగా అనిపించే స్థాయికి చేరుతుంది. తక్షణ ఉపశమనం కోసం నొప్పి నివారణ మాత్రలు తీసుకోవడం తాత్కాలిక ఉపాయం మాత్రమే. కానీ అసలు సమస్యను తగ్గించేందుకు జీవనశైలిలో మార్పులు తప్పనిసరి. కుటుంబాల్లో పిల్లలు, పెద్దలు అందరూ గాడ్జెట్లలో మునిగిపోయే ఈ కాలంలో, ఒకరితో ఒకరు మాట్లాడటం కంటే స్క్రీన్‌కు ఆసరా పెట్టుకోవడం ఎక్కువైంది. ఈ నిశ్శబ్ద జీవనశైలి శరీరం మాత్రమే కాదు, మనసును కూడా బిగుసుకు పోయేలా చేస్తోంది. శరీరాన్ని చలనం లో ఉంచడం అంటే కేవలం ఆరోగ్య షయం కాదు, అది సంబంధాలను కదలికలో ఉంచే మార్గం కూడా. కుటుంబంగా నడకకు వెళ్లడం, ఇంట్లోనే కలిసి కొన్ని సులభమైన స్ట్రెచింగ్‌లు చేయడం వెన్నెముక ఆరోగ్యాన్ని కాపాడటమే కాక, జీవనశైలిలో సాన్నిహిత్యం పెంచుతుంది. వెన్నెముక ఆరోగ్యం గురించి మాట్లాడేటప్పుడు ఉద్యోగ ప్రదేశాల్లో ఉండే బాధ్యతను కూడా మర్చిపోకూడదు. ఆఫీసుల్లో శరీరానికి అనుకూలమైన కుర్చీలు అమర్చడం, ఉద్యోగులను మధ్య మధ్యలో కదలిక చేయాలని ప్రోత్సహించడం, చిన్న విరామాలకు అవకాశం ఇవ్వడం వంటి చర్యలను అనుసరించడం సంస్థల బాధ్యతగా మారాలి. ఉద్యోగి ఆరోగ్యం కాపాడితేనే అతను సంస్థకు నిరంతరం శక్తిమంతంగా పనిచేయగలడు అనే అవగాహన పెరగాలి. ఇది మొత్తంగా చూసినప్పుడు టెక్నాలజీ మన జీవితాన్ని సులభతరం చేసినా, దాన్ని ఎలా వినియోగిస్తామన్నది మన ఆరోగ్యాన్ని నిర్ణయిస్తుంది. వెన్నెముక మన శరీరానికి ఇచ్చిన బలమైన బహుమతి. దానిని నిర్లక్ష్యం చేస్తే ఆ బలం బలహీనతగా మారుతుంది. ఈ దినం ఒక గుర్తింపుగా కాకుండా ఒక సంకల్పంగా మారాలి. ప్రతిరోజూ కొద్దిపాటి కదలిక, సరిగా కూర్చునే అలవాటు, శరీరాన్ని వినే మనసు ఇవే ఆరోగ్యకరమైన వెన్నెముకకు బలమైన ఆధారం.

# సీజేఐపై దాడి చేసిన వ్యక్తిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలి

**- అరెస్ట్ చేసి జైలుకు పంపాలి**
**- సీజేఐపై దాడికి నిరసనగా ఈ నెల 17న ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి**
**- ఎమ్మార్పీఎస్ కమలాపూర్ మండల ఇంచార్జ్ శనిగరపు రవీందర్ మాదిగ**



**వేద న్యూస్, కమలాపూర్ :**


హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో ఎమ్మార్పీఎస్ కమలాపూర్ టౌన్ అధ్యక్షులు కొయ్యడ రమేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ కమలాపూర్ మండల ఇన్చార్జ్ శనిగరపు రవీందర్ మాదిగ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన జస్టిస్ బి ఆర్ గవాయి మీద కోర్టులో రాకేష్ కిషోర్ అనే లాయర్ దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆ దాడిని కేవలం ఆయన మీద జరిగిన దాడిగానే కాకుండా యావత్ భారతదేశంలో ఉన్న దళితులందరిపై జరిగిన దాడిగా, భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా, భారత న్యాయ వ్యవస్థ మీద జరిగిన దాడిగా తాము భావిస్తున్నట్లు తెలిపారు. సీజేఐ పై దాడి చేసిన లాయర్ కేవలం కుల దురహంకారంతోనే, వ్యక్తిగత కక్షతోనే దాడి చేసినట్లు స్పష్టంగా అర్థమవుతుందని, ఇప్పటి నుంచైనా కుల దురహంకారంతో దళితులపై దాడులు చేయడం మానుకోవాలని లేనిపక్షంలో దాడి చేసిన వారు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సిజెఐ పై దాడికి నిరసనగా ఈ నెల 17న ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడికి పిలుపునిస్తున్నామని, ఈ కార్యక్రమంలో కులాలకు, మతాలకు, పార్టీలకతీతంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలు, మేధావులు పాల్గొనాలని ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ శనిగరపు రవీందర్ మాదిగ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎం ఎస్ పి జిల్లా నాయకులు నద్దునూరి ప్రసాద్ మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా నాయకులు బోయినీ సంపత్, పుల్ల శ్రీనివాస్ మాదిగ, పుల్ల అద్భుతరావు, ఇంజపెల్లి రామస్వామి, అంకిల్ల రాజమల్లు మాదిగ, పుల్ల హేమంత్ మాదిగ, గాజుల సురేష్ మాదిగ, ఎంఎస్పీ మండల నాయకులు అంబటి భూమయ్య, శనిగరపు ఆనందం మాదిగ, పల్లవేణి లక్ష్మీనారాయణ, మొగిలిచర్ల మధు, కుమ్మరి స్వామి, శనిగరపు జయరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ‘ధూపదీప నైవేద్యం’ స్కీమ్‌లో చేర్చండి

**- చింతలపల్లి గ్రామ సీతారామ అంజనేయ స్వామి వారి టెంపుల్‌ను..**
**- మంత్రి కొండా సురేఖకు మినిస్టర్ పొన్నం ప్రభాకర్ లేఖ**

**వేద న్యూస్, ఎల్కతుర్తి:**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల పరిధిలోని చింతలపల్లి గ్రామంలోని సీతారామ అంజనేయ స్వామి దేవస్థానాన్ని ధూప దీప నైవేద్య పథకంలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.ఈ మేరకు ఆయన బుధవారం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు లేఖ రాశారు. నిత్యం స్వామి వారికి పూజలు అందేలా ధూప దీప నైవేద్యం పథకంలో చేర్చాలని తెలిపారు. కాగా, గ్రామ సీతారామాంజనేయ స్వామి వారి టెంపుల్‌ను ఎండోమెంట్ ‘ధూపదీపనైవేద్యం’ స్కీమ్‌లో చేర్చాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ రాయడం పట్ల చింతలపల్లి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.



PONNAM PRABHAKAR
M.A., LL.B.
Minister for Transport, BC Welfare,
Government of Telangana

Off : Dr. B. R. Ambedkar Telangana State Secretariat, Room No. 27, 5th Floor, Hyd-22., Ph : 040-23459924/25
E-mail : transportministerpeshi@gmail.com
Res : Quarter No.5, Ministers Quarters, Road No.12, Banjara Hills, Hyd-34., Ph: 040-29553983

Lr No: 461/HSBCO/T&BW/2025, Dated: 15-10-2025

Dear Smt. Konda Surekha Garu,

I wish to inform you that Sri Seetha Rama Anjaneya Swamy Temple, located in Chinthalapally village of Elakathurthy mandal in Hanamkonda district, falling under my Husnabad constituency, is an important place of worship for the local devotees and has been serving the spiritual needs of the surrounding communities for many years.

In view of its significance and the devotion of the local people, I request that the temple be sanctioned and registered under the Dhupa Dheepa Naivedyam Scheme to ensure regular puja services and maintenance support.

With Regards,

PONNAM PRABHAKAR

To
Smt. Konda Surekha Garu,
Hon'ble Minister for Forest, Environment and Endowments,
Govt. of Telangana,
Hyderabad.

# డీసీసీ వైపు యువనాయకుడి చూపు

## - అబ్జర్వర్ కి తన పత్రాన్ని అందజేస్తున్న వికేఆర్‌బి

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగ అవకాశం కల్పించాలని మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వపల్లి సత్యనారాయణ ఆశీస్సులతో మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఐసీసీ అబ్జర్వర్ కర్ణాటక శాసనసభ్యులు మన్నే శ్రీనివాస్ కి తనకు సంబంధించిన బయోడేటా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అంతగిరి వినయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్ స్ యు ఐ మండల అధ్యక్షుడిగా నియోజకవర్గ అధ్యక్షుడిగా, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఎలక్షన్ లో పాల్గొన్ని విజయం సాధించి మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలుపొంది పార్టీకి ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి అహర్నిశలు పాటుపడతూ 2019 స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోవడం జరిగింది.పార్టీ కష్టసమయంలో పార్టీ కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని ఎందరో నాయకులు మారిన నేను పార్టీ మారకుండా అప్పటి తెరాస ప్రభుత్వం పై వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేస్తే కేసులపై కోర్ట్ చుట్టూ తిరుగుతున్నా. ముఖ్యంగా మా నాన్న అంతగిరి బాలపోచయ్య 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ కార్యకర్త గా మొదలైన జీవితం మండల శాఖ అధ్యక్షుడిగా, బ్లాక్ స్థాయి అధ్యక్షులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ వివిధ పదువులలో పనిచేశారు. పార్టీ గుర్తించి సిరిసిల్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా కొండగట్టు దేవస్థానం బోర్డు మెంబెర్ గా అవకాశం ఇచ్చింది. పార్టీ మారకుండా ఇప్పటి వరకి పార్టీలో కొనసాగుతున్నాము.కావున నా అభ్యర్థిత్వం న్ని పరిగణలోకి తీసుకోని నాకు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులగా అవకాశం కల్పించాలని విచ్చేసినా ఏఐసీసీ అబ్జర్వర్ కర్ణాటక శాసనసభ్యులు మన్నే శ్రీనివాస్.




మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ.కి ప్రభుత్వ విప్ రాజన్న సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్.కి బయోడేటా ఫామ్ ఇవ్వడం జరిగింది.

# పీఆర్సీని ప్రకటించాలి

**వేద న్యూస్, హన్మకొండ:**



తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ భీమదేవరపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని కొత్తపల్లి ,ముల్కనూర్,ముత్తారం కొత్తకొండ, గట్లనరసింగపూర్, మల్లారం, ముస్తఫా పూర్ తదితర పాఠశాలల్లోని ఉపాధ్యాయులతో బుధవారం సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నే బోయిన తిరుపతి సమావేశాల్లో మాట్లాడుతూ.. ప్రభుత్వం పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత పిఆర్సి కాలం రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ ప్రభుత్వం నేటికీ పిఆర్సి పైన నిర్ణయం చేయకపోవడం సరైన ది కాదని చెప్పారు. పెండింగులో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వము ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ప్రతినెల రూ. 700 కోట్లను విడుదల చేసి పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ ఎన్జీవోల పేరు మీద ఉపాధ్యాయులకు ఇస్తున్న వివిధ రకాల శిక్షణలను నిలిపివేయాలని,పాఠశాల నుండి టీచర్లను దూరం చేయడం సరైనది కాదని పేర్కొన్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలంలో ప్రభుత్వము ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులకు సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, ఉద్యోగులను క్రమబద్ధీకరించి టైం స్కేలు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 317 జీవోలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులందరికీ తాత్కాలిక బదిలీకి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు చందుపట్ల రాజేందర్ , చంద్రగిరి లక్ష్మయ్య,మండల శాఖ ప్రధాన బాధ్యులు కాలేసి కొమరయ్య ,ప్రతాప్ అనిల్, వివిధ పాటశాలల ప్రదానోపాద్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# భారతావనిలో ఆకలి కేకలు!

**వేద న్యూస్, డెస్క్:**

ప్రపంచం వ్యాప్తంగా సాంకేతిక రంగం దూసుకుపోతుంటే, కొన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలు అమాంతం ఎదుగుతుంటే, మన దేశంలో మాత్రం ఇప్పటికీ కోట్లాది మంది ప్రజలు రెండు గుప్పెడు అన్నం కోసం కష్టపడుతున్న వాస్తవం మన మనసులను బాధపెడుతుంది. ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం ఆకలి సమస్యపై పెద్ద స్థాయిలో చర్చ జరుగుతుంది. కాని చర్చలకే పరిమితమై సమస్య మూలాలు మాత్రం యథాతథంగానే ఉన్నాయి. భారత దేశం వ్యవసాయ ప్రధాన దేశమని గర్వంగా చెప్పుకుంటూనే, అదే దేశంలో లక్షల మంది పిల్లలు పోషకాహారం లేక బలహీనంగా పెరుగుతున్నారు. ఇది మనకు ఎదుగుదల మీదున్న గర్వాన్ని ప్రశ్నించే విషయం.

దేశంలో ఆహారం కొరత అసలు లేదు. అన్నం, గోధుమ, పప్పుధాన్యాలు, కూరగాయలు డొంక ప్రకాశంగా పండిరచే రైతులు మనకు ఉన్నారు. కానీ ఉత్పత్తి సరైన పద్ధతిలో వినియోగదారులకి చేరడం లేదు. మధ్యవర్తుల దోపిడీ, భండార నిర్వహణలో లోపాలు, ప్రభుత్వ పంపిణీ వ్యవస్థలో అవినీతి వంటి కారణాల వల్ల అర్హులను ఆహారం చేరే సమయాన అది మార్గమధ్యంలోనే అదృశ్యమవుతోంది. ప్రజలకు ఆహారం అవసరం, వ్యవస్థకు మాత్రం లెక్కలు మాత్రమే ప్రాధాన్యతగా మారాయి. గ్రామీణ ప్రాంతాల్లో భూమి



ఉన్నా దానిని సాగు చేసేందుకు రైతులకు తగిన వనరులు లేవు. ఇంధనం, ఎరువుల ధరలు పెరుగుతూ ఉండటం వల్ల పంటల నుండి రాబడి ఆశించినంతగా రావడం లేదు. దీంతో రైతులు మళ్ళీ అప్పుల బాట పట్టి పాత కష్టాల చక్రంలోనే తిరుగుతూ ఉంటారు. ఒకవైపు రైతుల ఆత్మహత్యలు పెరుగుతుంటే, మరోవైపు రైతు పండిరచిన ధాన్యం ధరకలేక గోదాముల్లో కుప్పలుగా పాడ్కెపోతుంది. ఇది ఆకలి సమస్యకు రెండవ ముఖం.

పట్టణాల్లో పరిస్థితి ఇంకొంచెం భిన్నంగా ఉంటుంది. ఇక్కడ ఆహారం లభ్యత సమస్య కాదేమో కానీ దాని విలువ గల్లంత్కెపోయింది. విందుల పేరుతో వృథాగా పారేయబడుతున్న ఆహారం ఎంతో మందికి ప్రాణరక్షణ అవ్వగలదు. కానీ మన జీవనశ్కెలిలో ఆ ఆలోచనకి చోటు లేకుండా పోయింది. ఆహార వృథా, ఆకలి సమస్యల మధ్య మనం గీయని గీత స్పష్టంగా కనిపిస్తుంది. ఇది కేవలం పేదరికం సమస్య కాదు, మనసు సమస్య కూడా. ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టినా అమలులో పారదర్శకత లేకపోవడం మరో పెద్ద లోపం. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ద్వారా అందించాల్సిన బియ్యం లెక్కల్లో ఉండి వాస్తవానికి మాత్రం కొద్ది మంది చేతుల్లోనే ఆగిపోతుంది. గ్రామీణ జాబితాల్లో పేర్లు ఉన్నా వారికి డిపో వద్ద గౌరవప్రదంగా ఆహారం అందించే విధానం లేదు. ఆకలి కేవలం శారీరక బాధ కాదు, అది గౌరవం కోల్పోయే వేదన కూడా.

ఆకలి సమస్యను పూర్తిగా నిర్మూలించాలంటే ప్రభుత్వం మాత్రమే కాదు, సమాజం మొత్తం బాధ్యత తీసుకోవాలి. ఆహారం పట్ల గౌరవం కలిగిన సంస్కృతిని మళ్ళీ నాటాలి. పంటలను రైతు నుంచి వినియోగదారునికి చేర్చే మార్గంలో నిజాయితీని తీసుకురావాలి. వృథాను తగ్గించే దిశగా ప్రతి ఇంటి నుండి చిన్న చర్య మొదలవ్వాలి. ఆకలి అంటే కేవలం అన్నం లేకపోవడం కాదు, దానికి దారి తీసే నిర్లక్ష్యం, అసమానత, అవినీతి అనే మూడు మూల కారణాలను నిర్మూలించగలిగితేనే ప్రపంచ ఆహార దినోత్సవం నిజమైన అర్థాన్ని సంతరించుకుంటుంది. భారత దేశంలో ఆకలి సమస్యను అర్థం చేసుకోవాలంటే కేవలం గణాంకాలపై చూపు కట్టిపెట్టడం సరిపోదు. ప్రతి గ్రామంలో, ప్రతి బస్తీలో, ప్రతి చిన్న పిల్లవాడి కళ్లలో కనిపించే ఆశను, నిరాశను చూడాలి. పాఠశాలకు ఆకలితో వెళ్తున్న పిల్లవాడి మనసులో చదువు అనే ఆలోచన ఎలా నిలదొక్కుకుంటుంది? మధ్యాహ్న భోజన పథకం ఉన్నప్పటికీ అక్కడ కూడా నాణ్యత లోపాలు, అవగాహన లోపాలు తరచూ బయటపడుతున్నాయి. ఆకలి కేవలం బతుకుదెరువు సమస్య కాదు, అది విద్య, ఆరోగ్యం, అభివృద్ధి అన్నీ దెబ్బతింటున్న మూలకారణం.

మన దేశపు సంస్కృతిలో అన్నాన్ని 'ప్రసాదం'గా భావించే గొప్పతనం ఉంది. కానీ అదే సంస్కృతిలో ఆహారం వృథా అవుతున్న వాస్తవాన్ని జీర్ణించుకోవడం కష్టమే. పెళ్లిళ్లు, వేడుకలు, హెూటళ్ళలో ఎవరూ గమనించని వందలాది ప్లేట్లు చెత్త బుట్టల్లో పడుతుంటాయి. మరో వైపు అదే పట్టణంలో భిక్ష అడిగే చేతులు కాచుకుని నిలబడుతుంటాయి. ఈ విరుద్ధ దృశ్యాలను చూసే సమాజం ఎప్పుడు మేల్కొంటుందోనన్న ప్రశ్న ప్రతి సారి మనల్ని వెంటాడాలి. మనం తినే ప్రతి ముద్దలో మరోరి ఆకలి బాధను గుర్తు చేసుకోవడం నేర్చుకుంటేనే సమస్యకు ఆరంభ పరిష్కారం మొదలవుతుంది.

**– ఆకలి కేకలు లేని దేశం సాధ్యమే!**

ఆకలి లేని దేశం అనేది కేవలం స్వప్నం కాదు, సాధ్యమే. కానీ అందుకు మనలో ప్రతి ఒక్కరి పాత్ర ముఖ్యం. రైతు ఆత్మగౌరవాన్ని కాపాడటం, ఆహారం పట్ల కృతజ్ఞతను పెంచటం, పాలనలో పారదర్శకతను డిమాండ్ చేయటం మన సామూహిక బాధ్యత. ఆకలి సమస్య పరిష్కారం అనేది కేవలం పథకాలతో కాదు, మనసుల మార్పుతో మొదలవుతుంది. ప్రపంచ ఆహార దినోత్సవం ఒక్కరోజు కార్యక్రమంగా కాదు, ప్రతి రోజు ఆహారం విలువను గుర్తు చేసే మనంతర్మధనంగా మారితేనే ఈ రోజు నిజమైన అర్థం పొందుతుంది.

# ఇంటి పెద్దల వృద్ధాశ్రమ బాట!

**వేద న్యూస్, డెస్క్:**

మన భారతీయ కుటుంబ వ్యవస్థ ప్రపంచంలో ప్రత్యేకమైంది అని గర్వంగా చెప్పుకునే మన సమాజంలో ఇప్పుడు ఒక నిశ్శబ్ద మార్పు కనిపిస్తోంది. ఒకప్పుడు ఇంటి పెద్దల మాటే ఇంటి ధర్మం, వారి సాన్నిహిత్యమే ఇంటి సౌభాగ్యం అని భావించేవారు. కానీ కాలం మారింది, జీవనపద్ధతి మారింది, మనసుల లెక్కలు కూడా మారిపోయాయి. ఈ మార్పులో అత్యంత బాధాకరమైన దృశ్యం ఏమిటంటే వృద్ధులు తమ సంతానం ఉన్నప్పటికీ వృద్ధాశ్రమాలకు వెళ్లాల్సిన పరిస్థితికి రావడం. ఇది కేవలం వారి జీవనసౌకర్యానికి తీసుకున్న నిర్ణయమా లేదా మన సంస్కృతికి ఎదురైన ఓ చేదు ప్రశ్నా అనే ఆలోచన మన మనస్సుల్లో మెదలడం సహజం. ఆధునిక జీవనశ్కెలి వేగంగా మారుతోంది. ఉద్యోగాల కోసం పిల్లలు పట్టణాలకు, విదేశాలకు వెళ్లిపోతున్నారు. అక్కడ జీవన పోరాటం తీవ్రమై కుటుంబ జీవితం గడపడం కష్టం అవుతోంది. డబ్బుతో కూడిన సౌకర్యాలు ఉన్నా సమయం కొరత. ఈ టైం శూన్యతే ఇంటి పెద్దలకు దూరాన్ని కలిగిస్తోంది. కొందరు తమ పెద్దలను చూసుకునే సామర్థ్యం మనకు లేదని చెప్పి వృద్ధాశ్రమాలను ఆశ్రయంగా భావిస్తున్నారు. అక్కడ వారికి సౌకర్యాలు ఉంటాయని భావించి ఈ నిర్ణయాన్ని సమకాలీనత పేరుతో సరైనదిగా చూపే ప్రయత్నం కూడా జరుగుతోంది. కానీ వాస్తవం ఏమిటంటే వృద్ధాశ్రమం ఒక ఇంటి ప్రత్యామ్నాయం కాదు. అది ఒక ప్రత్యామ్నాయం తప్ప, ఆప్యాయతల జీవనశ్కెలికి మారుపేరు కాదు. పెద్దలు కోరేది కేవలం ఆహారం, మందులు మాత్రమే కాదుబీ మాట మాట్లాడే ఓ మనసు, తమను వినే ఓ చెవి, వారి అనుభవాలను విలువైనవిగా భావించే ఓ చూపు. ఈ భావోద్వేగ అవసరాలను ఏ సంస్థ కూడా పూర్తిగా తీర్చలేం. సౌకర్యాల తో కూడిన వృద్ధాశ్రమం ఉన్నా, ఇంటి ఒడిలో ఉండే ఆత్మీయత అందుబాటులోకి రాదు.

మరొకవైపు, వృద్ధాశ్రమాలకు పంపడం వెనుక ఉన్న భావజాలం కూడా ప్రశ్నించదగినదే. పెద్దల సంరక్షణను ఒక బాధ్యతగా కాకుండా భారం అని చూడటమే పెద్ద సమస్య. వారిని చూసుకోవడం అంటే మన జీవిత వేగం తగ్గిపోతుందని అనుకోవడం ఆధునిక మనస్తత్వంలో పెరుగుతున్న చల్లదనం. చిన్నప్పుడు మన బాల్యాన్ని మోసిన చేతులను ఇప్పుడు మనం కాలంతో నెట్టి దూరం చేస్తే అది కేవలం సంబంధం కోల్పోవడం కాదు, మనశ్శాంతి కోల్పోవడమూ కూడా.

సమస్యకు పరిష్కారం వృద్ధాశ్రమాలను తప్పుబట్టడం కాదు, మన జీవనశ్కెలిలో మానవీయతను మళ్లీ నాటుకోవడమే. పెద్దలను ఇంట్లో చూసుకోవడం సాధ్యం కాని పరిస్థితులు నిజంగా ఉన్నప్పుడు వారికి గౌరవప్రదమైన జీవితం కల్పించే ప్రయత్నం చేయాలి. కానీ సామర్థ్యం ఉన్నప్పటికీ వారిని దూరం చేయడం మన విలువల వ్యవస్థ బలహీనపడుతున్న దనడానికి నిదర్శనం. కుటుంబం అంటే కలిసి ఉండడమే కాదు, కలిసి భావించడం కూడా. పెద్దలను మన జీవితంలో ఒక మూలన పెట్టడం కాదు, మనసుకు మధ్యలో ఉంచుకోవడమే కుటుంబ ధర్మం. మన పిల్లలకు ఇచ్చే అత్యంత గొప్ప పాఠం పుస్తకాల ద్వారా కాదు, మన ప్రవర్తన ద్వారా. పెద్దల పట్ల మన వైఖరినే వారు తమ భవిష్యత్తు సంబంధాల బ్లూప్రింట్‌గా చూస్తారు. మనం వారికి దగ్గరగా ఉంటేనే వారు మనకు దగ్గరగా ఉంటారు. వృద్ధాశ్రమాల



పెరుగుతున్న సంఖ్య మన అభివృద్ధికి గుర్తు కాదు, మన సంబంధాల తగ్గుతున్న ఉష్ణానికి గుర్తు. కాలం ఎంత మారినా మనసు చల్లగా మారకూడదనే అవగాహన కలిగినప్పుడు మాత్రమే మన కుటుంబ వ్యవస్థ మళ్లీ బలపడుతుంది.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073